WWW.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు


మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

02-12-2024

# నేడు ఉమ్మడి జిల్లాలో పొంగులేటి పర్యటన



రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిసెంబర్ 2న సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు.

3లో



2 లో

# ఇంకా మాఫీ కాలే

## 36148 రైతులకు రిక్తహస్తం

- అధిక రుణాలే శాపమా
- 10 ఏండ్లుగా దగా పడుతున్న అన్నదాతలు
- రుణమాఫీ లేక, రైతు భరోసా లేక ఆవేదన
- ముఖ్యమంత్రి పైనే మాఫీ ఆశలు

అధిక రుణాలే ఆ రైతులకు శాపంగా మారాయి. పాలకులు మారిన ఆ రైతుల ఆశలు మాత్రం నెరవేరడం లేదు. గత కేసిఆర్ ప్రభుత్వంలో దగా పడ్డ ఆ రైతులకు రేవంత్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని ఆశించినా ఆశాభంగం అయింది. ఎన్నికల సమయంలో నాడు కెసిఆర్, ఇప్పటి రేవంత్ రెడ్డి ల సైతం రైతులందరినీ ఆదుకుంటామని ప్రగల్బాలు పలికిన వీరికి మాత్రం నిరాశ తప్పడం లేదు. ఫలితంగా ఆ రైతులు పాలకుల హామీలు నీటి మూటలేననే నిర్ణయానికి వచ్చేసారు.

ఖమ్మం, మహా

## అమెరికా నుంచి ఖమ్మం జిల్లా విద్యార్థి మృతదేహాన్ని తెప్పించేందుకు

# ఎంపీ విశేష కృషి

- ఇప్పటికే..ముఖ్యమంత్రికి లేఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి
- అమెరికా చికాగోలోని కాన్సులేట్ కార్యాలయం ద్వారా.. వేగిరం
- ఎన్ఆర్ఐ, తానా విభాగాలతో సంప్రదింపులు .



5 లో

# ఉత్సాహంగా 2కె రన్



3 లో

# ఆమెపై కక్ష

- వేధింపులకు నలుగుతున్న సబ్ రిజిస్ట్రార్
- మేం చెప్పింది చేయకుంటే.. మీడియాను దింపుతాం
- బదనాం చేస్తాం.. ఉద్యోగం పీకిస్తాం
- విలేకర్ల పేర్లతో అనాగరిక చర్యలు
- తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయనన్నందుకు దందా
- అనాగరిక చర్యలపై మండిపడుతున్న ప్రజాసంఘాలు.. స్థానికులు

5 లో



మహా పత్రిక
ANN తెలుగు

# రైతు పండుగ విజయవంతం

## మంత్రి తుమ్మలకు పీసీసీ చీఫ్ అభినందనలు



**ఖమ్మం, డిసెంబర్ 01, మహా:** మహబూబ్ నగర్‌లో జరిగిన రైతు పండుగ విజయవంతం సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా వారి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. రైతు పండుగలో మూడు రోజుల పాటు మంత్రి తుమ్మల స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, ఆధునిక సాగు పద్ధతులు , యాంత్రీకరణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మంచి మార్గదర్శకత్వాన్ని అందించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీపై, రైతు భరోసా పై స్పష్టతనిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రేవంత్ పాలనలో తెలంగాణ "రైతు రాజ్యం"గా మారిందని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఒక ఆదర్శ రైతు పిల్లగా రైతాంగానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తమ నివాసానికి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల శాలువా కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఇరువురు నాయకులు మర్యాద పూర్వకంగా సమావేశమై చర్చలు జరిపారు.

# టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



**ఖమ్మం సిటి, డిసెంబర్01, మహా:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం కార్పొరేషన్‌లోని ఎనిమిదవ డివిజన్ వైయస్సార్ కాలనీలో డివిజన్ నాయకురాలు మేకల సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కార్యకర్తలందరూ సభ్యత్వ నమోదు చేసుకొని పార్టీలో మరింత చురుకుగా భాగస్వామ్యులవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం, 2024-26 సంవత్సరాలకు ప్రమాద బీమా సౌకర్యాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ చర్య కార్యకర్తల సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, పార్లమెంట్ అద్వాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్, నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు, ఆర్. నాగాచారి, సృజన పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

**ఖమ్మం సిటి, డిసెంబరు 01:** ఖమ్మం నగరం రోజురోజుకు అభివృద్ధి అవుతున్న క్రమంలో సుందర పట్టణంగా అభివృద్ధి చేయాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను కేటాయించి నగర శివారు ప్రాంతా లను రఘునాధపాలెం మండల ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు.ఆదివారం ఖమ్మం గుమస్తాల సంఘ భవనంలో సిపిఎం పార్టీ 3 టౌన్ జనరల్ బాడీ సమావేశం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వాజేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైవిక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు సిపిఎం పార్టీత్రీ టౌన్ నాయకులు ఎస్ కే సైదులు యర్రా గోపి వేల్లంపల్లి వెంకట్రావు పత్తిపాక నాగ సులోచన ఎస్ కే ఇమామ్ శీలం వీరబాబు మద్ది



సత్యం రంగు హనుమంత చారి సారంగ పాపారావు పోతురాజు జార్జి ఎస్ కే బాబు నాయిని నరసింహారావు ఎస్.కె కాసిం గబ్బేటి పుల్లయ్య చీకట మల్ల శ్రీనివాసరావు శ్రీనివాస చారి ఎస్కే అమీనా యర్రా నగేష్ పగడాల మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**తిరుమలాయపాలెం: డిసెంబర్01, మహా:** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో వడ్ల కొనుగోలు సమస్య తీవ్రత వున్నది. ఈ పరిణామాలపై స్పందించిన అఖిలపక్ష నాయకులు బుధవారం గ్రామాన్ని సందర్శించి రైతుల సమస్యలను పరిశీలించారు. సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, టిఆర్ఎస్ మండల నాయకుడు జక్కుల యాదగిరి మాట్లాడుతూ, "బచ్చోడు గ్రామంలో వెంటనే వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వడ్లను తరలించాలంటే రైతులకు గడ్డు పరిస్థితులు ఎదురవుతాయి. ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలి, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు బింగి రమేష్, కార్యదర్శులు తుళ్లూరు నాగేశ్వరరావు, అంగిరేకుల నరసయ్య, గొర్రెపాటి దర్గయ్య వంటి రైతు సంఘాల నాయకులు కూడా ఈ డిమాండుకు మద్దతు ప్రకటించారు.

# అధిక రుణాలే శాపమా

## 36,148 మంది రైతులకు రిక్తహస్తం

- 10 ఏండ్లుగా దగా పడుతున్న అన్నదాతలు
- రుణమాఫీ లేక, రైతు భరోసా లేక ఆవేదన

**ఖమ్మం , డిసెంబర్ 1, మహా:** అధిక రుణాలే ఆ రైతులకు శాపంగా మారాయి. పాలకులు మారిన ఆ రైతుల ఆశలు మాత్రం నెరవేరడం లేదు. గత కేసిఆర్ ప్రభుత్వంలో దగా పడ్డ ఆ రైతులకు రేవంత్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని ఆశించినా ఆశాభంగం అయింది. ఎన్నికల సమయంలో నాడు కెసిఆర్, ఇప్పటి రేవంత్ రెడ్డి ల సైతం రైతులందరినీ ఆదుకుంటామని ప్రగల్బాలు పలికిన వీరికి మాత్రం నిరాశ తప్పడం లేదు. ఫలితంగా ఆ రైతులు పాలకుల హామీలు నీటి మూటలేననే నిర్ణయానికి వచ్చేసారు. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేస్తానని ప్రకటించిన నాటి కెసిఆర్ దగ్గర నుండి ఇప్పటి రేవంత్ రెడ్డి వరకు 2 లక్షల పై రుణాలు తీసుకున్న రైతులు దగా పడుతూనే ఉన్నారు. 2018 సంవత్సరంలో కెసిఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు రెండు లక్షల రూపాయల పైన రుణాలు తీసుకున్న రైతుల రుణాలు మాఫీ అవుతాయని భావించారు. కానీ నడు కెసిఆర్ విడతలవారీగా రుణమాఫీ చేసి తీరా వీరి దగ్గరికి వచ్చేసరికల్లా కప్ప దాటుడు వ్యవహారం చేశారు. దీంతో టిఆర్ఎస్ ప్రభుత్వం లో రెండు లక్షల రుణమాఫీ రైతులకు చుక్కెదురయింది. కాగా గత ఏడాది ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2018 తర్వాత తీసుకున్న రుణాలన్నీ రద్దు చేస్తానని హామీ ఇచ్చారు. ఏడాది కాలంలోనే ఎవరూ చేయని విధంగా రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా నాలుగు విడతల్లో 1,33,197మంది రైతులకు



లబ్ధి చేకూరింది. మొదటి విడత లో 57,857 మంది రైతులకు 264.22 రుణాలు, రెండో విడత లో 33,942 రైతులకు 262.50 రుణాలు, మూడో విడతలో 23,546 మంది రైతులకు 245.85 రుణాలు, నాలుగో విడతలో 17.852 మంది రైతులకు 154.03 కోట్ల రుణాలు మంజూరు చేసి వారి హృదయంలో మరచిపోలేని మనిషిగా నిలిచిపోయాయి. రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కార్ 2018 నుండి తీసుకున్న రుణాలను పరిగణలోకి తీసుకోకుండా 2014 కంటే ముందు నుంచి కూడా తీసుకున్న రుణాలు పరిగణలోకి తీసుకొన్నది.

### 2014లో రైతుల రుణాలు

2014 సమయంలో రైతులు ఆయా బ్యాంకుల్లో వెసులు బాటును బట్టి రుణాలు తీసుకో వటం జరిగింది. కెసిఆర్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీని ఒకేసారి చేయకుండా విడుదల వారీగా చేయడం ఈ రైతులకు శాపంగా మారింది. తీసుకున్న రుణాలు కంటే అసలు వడ్డీతో కలిపి ఎక్కువ కావడంతో రైతులు అధిక రుణదాతలుగా మిగిలి పోయారు. కెసిఆర్ ఐదు సంవత్సరాల కాలంలో వీరిని పట్టించుకోలేదు. తాజాగా మరల రేవంత్ సర్కార్ కూడా ఇదే పరిస్థితి కొనసాగిస్తుందేమోనని రైతులు ఆందోళన పడుతున్నారు. వాస్తవానికి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 2018 సంవత్సరంలో 3లక్షల 75 వేలమంది రైతులు 2500 కోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారు. అయితే ఇప్పటివరకు రేవంత్ ప్రభుత్వం నాలుగు విడత ల్లో జిల్లా వ్యాప్తంగా 1 లక్ష 33 వేల 197 మంది రైతులకు మాత్రమే లబ్ధి చేకూర్చారు. సాంకేతిక కారణాల వల్ల జిల్లా వ్యాప్తంగా వేలాది మంది రైతులకు రుణమాఫీ చేయలేదని చెప్పకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు నెలలో కుటుంబ సర్వే నిర్వహించింది.

### రైతులు ఎదురుచూపులు

జిల్లా వ్యాప్తంగా 54 వేల కుటుంబాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. వీరిలో నాలుగో విడత కేవలం 17852 మందికి మాత్రమే రూ.154.03 కోట్లు మంజూరు చేశారు. ఇంకా రెండు లక్షల రూపాయలకు పైగా రుణాలు తీసుకుని రైతులు జిల్లా వ్యాప్తంగా 36,148 వేల మంది రైతులు పైగా రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. వేరే విషయంలో ప్రభుత్వం కుటుంబంలోని వ్యక్తులందరూ తీసుకున్న రుణాలు అన్నిటిని బ్యాంకులకు చెల్లిస్తేనే రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేస్తామని చేసి చెప్పింది. ప్రభుత్వం ఇచ్చే రెండు లక్షల రూపాయల కంటే బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పేరుకుపోయాయి. దీంతో రైతులు నిరాశ గానే మిగిలిపోయారు. అదెలా ఉండగా ఈ ఏడాది ఇప్పటివరకు రెండు విడుతలగా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు మంజూరు చేయలేదు. కానీ జిల్లా వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు ఇటు రుణమాఫీ కాక, అటు రైతు భరోసా అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడుల కోసం చేతిలో చిల్లిగవ్వ లేకుండా ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. బ్యాంకుల్లో కొత్త అప్పు కావాలన్నా పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త అప్పు వచ్చే పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ మాత్రం పాతబక్కాలి చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తామని తేల్చి చెప్పడంతో ఈ రైతుల కోసం అకమ్యగోచరంగా తయారైంది.

# ఉత్సాహంగా 2కె రన్



**ఖమ్మం, డిసెంబర్ -01:మహా:** ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ప్రజాపాలన విజయోత్సవ 2కె రన్ నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అన్నారు. ఆదివారం ఉదయం సర్దార్ పటేల్ స్టేడియం నుండి నిర్వహించిన 2కె రన్ ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు కలిసి జిల్లా పరిషత్ సెంటర్ వరకు 2కె రన్ ను ఉత్సాహంగా కొనసాగించారు. యువత, ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా అవగాహన కల్పిస్తూ 2కె రన్ నిర్వహించడం జరిగిందని, నిత్యం తమ దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిడులకు గురి అవుతూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో సమస్యలు ఎదురౌతున్నాయని ఎల్లప్పుడూ ధృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య వ్యాయామాలు, ఆహార నియమాలు పాటించి వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, ఉద్యోగులు, క్రీడాకారులు, పోలీసు, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి జిల్లాలో పొంగులేటి పర్యటన



**ఖమ్మం, డిసెంబర్ - 01:మహా:** రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిసెంబర్ 2న సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 6:30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10:30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి చేరుకొని మధ్యాహ్నం 2:00 గంటల వరకు టేకులపల్లి మండలంలో పర్యటించనున్నారు.
సాయంత్రం 4:30 గంటలకు నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 5:00 గంటలకు కొత్త కొత్తూరులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి మండల లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేస్తారు. సాయంత్రం 5:30 గంటలకు భైరవుని పల్లి, 6:00 గంటలకు రాయిగూడెం, 6:30 మంగాపురం తండా గ్రామాల్లో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 7:30 గంటలకు ఖమ్మంలోని తన నివాసానికి చేరుకుంటారు.

## చలో హైద్రాబాద్‌కు తరలిన మాలలు

**నేలకొండపల్లి, డిసెంబర్ 1 మహా:** మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైద్రాబాద్ కార్యక్రమం కు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి బస్సులు తరలివెళ్లాయి. ర్యాలీ ని మండల అధ్యక్షుడు బట్టిపోతుల ప్రకాషం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మాలల హక్కుల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై పునసమీక్షించుకోవాలని సూచించారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భైరం సుందర్. తెలగమల్ల నరేష్, దుంపల సుధాకర్, బీమాల రాంబాబు, బీమాల సౌభగ్యరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రాణాలు హరిస్తున్న రోడ్డు ప్రమాదాలు

**సత్తుపల్లి, డిసెంబర్1: మహా:** కిష్టారం గ్రామం సత్తుపల్లి పట్టణానికి మధ్య హైవే రోడ్డు ప్రమాదాలకు నిలియంగా మారింది. సింగరేణి గని ప్రభావిత ప్రాంతం కావడంతో బొగ్గు రవాణాకు వేచి ఉండే లారీల రద్దీ ఎక్కువ. రోడ్లపై సరైన డివైడర్ నిర్మాణం ప్రమాద సూచికలు లేకపోవడం తో వాహనాల స్పీడుకు బ్రేకుల్లేకుండా పోయాయి. ఈ మార్గంలో నిత్యం ఏదో ఒక ప్రమాదంలో ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్న అధికారులు అంటి ముట్టినట్టు వ్యవహరించడం కోసం మెరుపు. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఉకే.రాజు, స్వరూప దంపతులు తమ ఇద్దరి పిల్లలతో దైవదర్శనానికి చిన్న తిరుపతి వెళుతుండగా స్థానిక సింగరేణి సమంత క్యాంపు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కగా నిలిపి మిత్రుడు ప్రసాద్ కొరకు ఎదురుచూస్తుండగా గుర్తు తెలియని లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో బాలుడు యశ్వంత్ (4సం") ఘటన



స్థలంలోనే మరణించాడు. మధ్యాహ్నం 3 గంటలకు మరో ఘటన సత్తుపల్లి నుండి తమ స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం వెళుతుండగా కిష్టారం ఓ.సి సమీపంలో గుర్తుతెలియని వాహన ఢీకొట్టడంతో గొల్లమందల రామకృష్ణ (32సం") మృతి చెందాడు. ఇలాంటి ఘటనలు జరిగిన ప్రతిసారి రోడ్లపై డివైడర్ నిర్మించాలని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు, ప్రభుత్వ అధికారులకు అర్జీలు పెట్టుకున్న అధికారులు పట్టించుకోవడంలేదని పరిసర గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మరణాలు అధికారులకు కనువిప్పు కావాలని తక్షణమే రోడ్డుపై డివైడర్ నిర్మాణం సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# హెచ్ఐవి రహిత జిల్లా నిర్మాణంలో యువత పాత్ర కీలకం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి

**ఖమ్మం, డిసెంబర్ -01, మహా:** ఖమ్మం జిల్లాను హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎస్.ఆర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామరావు మాట్లాడుతూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్.ఐ.వి. నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని శాఖలు కూడా తమ వంతు బాధ్యతగా హెచ్.ఐ.వి. పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యమని తెలిపారు.జిల్లా ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్



మాట్లాడుతూ, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. అనంతరం డి.ఏ.పి.సి.యు. ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఏ.ఆర్.టి. ఖమ్మం, జనవాణి, జాగృతి, అప్పా ప్లస్, వై.ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్, సత్య సాయి సేవా సమితి స్వచ్ఛంద సంస్థ లకు అవార్డు లు ప్రధానం చేశారు.ర్యాలీ దారి పొడవునా పోలూరి రాము కళజాత బృందం ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు.ఈ ర్యాలీ లో మమతా నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు, జాగృతి, జనవాణి, అప్పా ప్లస్, వై ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, ఆశ పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

**ఖమ్మం సిటి, డిసెంబర్ 1:మహా:** గీతా జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న రిక్కా బజార్ స్కూల్‌లో భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లావ్యాప్తంగా 100 పైగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గోమాత పూజతో ప్రారంభమై, బ్రాహ్మణ వేద పండితుల ఆశీర్వచనాలతో కొనసాగింది. భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్థం చేయడమే పోటీ ప్రధాన ఉద్దేశం. "భగవద్గీతా సారాంశం సకల మానవాళికి శాంతి, క్రమశిక్షణ, మానవతా విలువలను నేర్పే అద్భుత గ్రంథం" అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి గుమ్మల్ల సత్యం మాట్లాడుతూ, "విద్యార్థులు భగవద్గీత శ్లోకాల ద్వారా జీవితానికి అవసరమైన సారాంశాలను గ్రహించి క్రమశిక్షణతో ఉన్నత శ్రేణికి ఎదగాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు గీతా సారాన్ని నేర్పడం బాధ్యతగా తీసుకోవాలి" అని సూచించారు.విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా షష్ట్యాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమాలు హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాల రక్షణకు ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ, కార్యదర్శి కృష్ణ, కోశాధికారి రవి సహా మండల స్థాయి కార్యకర్తలు, తిరుమల భక్తులు, ధార్మిక సంస్థల సభ్యులు, ఇస్కాన్ సంస్థ సభ్యులు, దుర్గా వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనం




**ఖమ్మం సిటి, డిసెంబరు 01, మహా:** విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్న ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ కి అసోసియేషన్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ తాత మధు అన్నారు.ఆదివారం ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెరుకూరి మామిడి తోటలో 'ఆత్మీయ సమ్మేళనం – వన సమారాధన' కార్యక్రమం జిల్లాలోని అసోసియేషన్ అధ్యక్షురాలు కానూరి హిమబిందు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా తాత మధు మాట్లాడుతూ, విదేశాలకు చదువులు, ఉద్యోగాల కోసం వెళ్ళే వారికి సలహాలు, సూచనలు అందించే, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలబోవడం కోసం ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు బత్తినేని నీరజ, ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ హనుమంతరావు, సహాయ కార్యదర్శులు వై.శ్రీనివాస రావు, పి.రాధాకృష్ణ, ట్రజరర్ ఎస్.నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, ఎం.స్వరూప రాణి, పి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా రజక

# వనమహోత్సవం





**ఖమ్మం సిటి, డిసెంబరు 01, మహా:** ఖమ్మం జిల్లా గొల్లగూడెం చెరుకూరి తోటలో ఆదివారం రజక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో దాదాపు 10,000 మంది రజకులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రజకుల ఆరాధ్యదైవం మాడెలయ్య స్వామికి పూజలు నిర్వహించి, చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య రజకుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజక సంఘం నాయకులు తుపాకుల ఎలగొండ స్వామి, పంతంగి వెంకటేశ్వర్లు రజకుల ఐకమత్యంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, సమాజంలో తమ స్థానాన్ని బలపరచుకోవడానికి విద్యతో పాటు ఐక్యత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఇతర నేతలు పాల్గొని రజకుల ఐకమత్యం మరియు అభివృద్ధిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వన సమారాధన గౌరవ సలహాదారులు తంగెళ్ళపల్లి శ్రీనివాస్, కమిటీ జిల్లా అధ్యక్షుడు కణతాల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కంద్రాతి వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## హలో మాల చలో హైదరాబాద్‌కు అంబేద్కర్ నగర్ కాలనీవాసులు

**సత్తుపల్లి, డిసెంబర్ 1: మహా:** రిజర్వేషన్లలో మాలలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ హైదరాబాదులో ఏర్పాటు చేసిన హలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమానికి మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు హాజరయ్యారు. మాలల ఉనికి కి మద్దతు తెలపడానికి తమ సొంత ఖర్చులతో బస్సులు ఏర్పాటు చేసుకొని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, కొండా ప్రభుదాసు, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి ప్రభాకర్, పిల్లి పుల్లయ్య, పాలకుర్తి కుమార్, తాళ్ల నాగేంద్ర, నక్క రవిబాబు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## కులమతాలను వాడుకొని ప్రజలను విభజిస్తున్నారు



**ఖమ్మం అర్బన్,డిసెంబర్ 01, మహా:** ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసేందుకు కులమతాలను వాడుకోవడం దారుణమని మాస్ లైన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఆదివారం జరిగిన కులమతాతీత జన భోజనాల వేదిక నుంచి వక్తలు విమర్శించారు. మలీదు జగన్ మామిడి తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి. రంగారావు, విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య, మాజీ మావోయిస్టు జంపన్న, స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు భాస్కర్ పాల్గొని మాట్లాడారు. ప్రజల ఐక్యతను దెబ్బతీయడానికి కులమతాలను ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజానీకం ఉద్యమించాలన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు కులమత కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. ఖమ్మం ప్రజలు ప్రత్యామ్నాయ సంస్కృతికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జనభోజనాలను ఘనంగా నిర్వహించిన మాస్ లైన్ నాయకులను వక్తలు అభినందించారు.

# స్వీపర్ల సమస్యలను పరిష్కరించండి

## ఏఐటియుసి నాయకురాలు సీతామహాలక్ష్మి

**ఖమ్మం సిటి, డిసెంబరు 01, మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమ్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు, స్కావెంజర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి డిమాండ్ చేశారు. స్వీపర్లు, స్కావెంజర్ల సమావేశం ఆదివారం మీరాబీ అధ్యక్షతన స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ వేతనాలు సరిగ్గా రావడం లేదని కొన్ని పాఠశాలల్లో సగం వేతనం ఫినాయిల్, ఇతర మెటీరియల్ కొనుగోలు చేసేందుకు ప్రధానోపాధ్యాయులు మినహాయించుకుంటున్నారని ఆమె ఆరోపించారు. పిల్లల సంఖ్యకు సరిపడ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రామ సంచాయతీ స్వీపర్లకు ఏడాది కాలంగా వేతనాలు చెల్లించడం లేదని బాకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీతామహాలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆదిలక్ష్మి, దేవా, గౌస్, పుల్లారావు, సుజాత, రామస్వామి, ముంతాజ్. అన్నపూర్ణ, రాణి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అర్చకుల కార్తీక వన సమారాధన

**కల్లూరు,డిసెంబర్01, మహా:** ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన వేడుకలు కల్లూరు మండలం డాక్టర్ సోమలింగ రెడ్డి మామిడి తోటలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 250 మంది అర్చకులు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేశారు.కార్యక్రమంలో కార్తీక దామోదర్ పూజ, రుద్రాభిషేకం నిర్వహించగా, పమ్మి రవి బృందం చే జానపద కళాకారులు ఆటపాటలతో సందడి చేశారు. అతిథులందరికీ కమ్మని విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవజ్జుల ప్రసాద్ శర్మ, మహిళా అధ్యక్షురాలు విశాలాక్షి గారిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమం నిర్వాహకులు కల్లూరు మండల డీడీఎన్ అధ్యక్షులు ఇంగువ పూర్ణానంద శర్మ, జిల్లా సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులను సన్మానించారు. వివిధ మండల సంఘాల బాధ్యులను కూడా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అర్చకులు ఇంగువ పూర్ణానంద శర్మ, అమ్మనమంచి కృష్ణ మోహన శర్మ, ఎన్.సీహెచ్. కృష్ణ, కోసమసింహం నరేంద్ర, భైరవభట్ల నాగేంద్ర, ఇతర మండల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అయ్యప్ప స్వాముల ఇరుముడి

**కామేపల్లి,డిసెంబర్ 01, మహా:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని రామాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 40 రోజుల దీక్షతో ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురుస్వామి, భాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి సహా 40 మంది అయ్యప్ప భక్తుల శబరి యాత్ర ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దిండిగల శబరినాథ్, అల్లిక బక్కయ్య, గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

## అమెరికా నుంచి ఖమ్మం జిల్లా విద్యార్థి మృతదేహాన్ని తెప్పించేందుకు

# ఎంపీ విశేష కృషి

**ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి**

**ఎన్ఆర్ఐ, తానా విభాగాలతో సంప్రదింపులు**



**ఖమ్మం, డిసెంబరు 01, మహా:** అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ.. అనే ఎంఎస్ విద్యార్థి దుర్మరణం చెందగా.. అతడి మృతదేహాన్ని మన దేశానికి త్వరగా రప్పించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. భారత కాలమానా ప్రకారం శనివారం తెల్లవారుజామున దూౌడగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని.. ఎంపీ సత్వరమే స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ సూచనతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. అమెరికాలోని భారత రాయబార కార్యాలయ( ఇండియన్ హై కమిషన్ ) అధికారులతో సంప్రదించారు. వీలైనంత త్వరగా.. సాయి తేజ మృతదేహాన్ని భారత్ కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే.. ఎన్ఆర్ఐ విభాగం ద్వారా, ఉత్తర అమెరికా తెలుగు సంఘం ( తానా) ద్వారా కూడా.. ఎంపీ రఘురాం రెడ్డి అమెరికాలో వేగంగా చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. శనివారం, ఆదివారం అమెరికాలో వారాంతపు సెలవులు ఉన్నప్పటికీ.. మానవీయ కోణంలో.. జాప్యం లేకుండా వీలైనంత త్వరగా సాయి తేజ మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేలా.. రెండు రోజులుగా కృషి చేస్తున్నారు. మృతుడి తండ్రి.. నూకారపు కోటేశ్వరరావు తో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఇప్పటికే ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎంపీ రఘురాం రెడ్డి అభయమిచ్చారు.

# ఆమెపై కక్ష

**వేధింపులకు నలుగుతున్న సబ్ రిజిస్ట్రార్.. చెప్పింది చేయకుంటే.. మీడియాను దింపుతాం**

**బదనాం చేస్తాం.. ఉద్యోగం పీకిస్తాం.. విలేకర్ల పేర్లతో అనాగరిక చర్యలు**

**తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయనన్నందుకు దందా.. అనాగరిక చర్యలపై మండిపడుతున్న ప్రజాసంఘాలు.. స్థానికులు**



**ఖమ్మం , డిసెంబర్ 01, మహా:** ఆమెపై కక్ష కట్టారు.. తాము చెప్పింది చేయాలని లేకుంటే ఇబ్బందులు తప్పవని మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మేము చెప్పిన నిబంధన ప్రకారమే నడుచుకోవాలి.. లేదంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం . అవసరమైతే పత్రిక ఛానల్లో మీపై వ్యతిరేకంగా వార్తలు రాయిస్తాం.. అంటూ హుకుం జారీ చేస్తున్నారుఊరు పేరు లేని ఆ విలేకరు లు..! ఇది ఎక్కడో కాదు జరిగేది ఖమ్మం నడిబొట్టును రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగే తంతు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రోజు జరిగే తతంగం ఇదే దీని వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు సదరు పేరు లేని విలేకరులు సబ్రెజిస్ట్రార్ క్యాబిన్లో కూర్చోని సామాన్య ప్రజలు లోపలికి వెళ్లకుండా సబ్రేజిస్ట్రార్ కి ఇబ్బందులు కలిగి స్థూ డబ్బులు అడుగుతూ స్టాఫ్ నీ కూడా బెదిరిస్తున్నారు .సిబ్బంది విధులుకి ఆటంకం కలిగిస్తున్నారు. అంతే కాకుండా సబ్ రిజిస్ట్రార్ ని సిబ్బంది ని డబ్బు డిమాండ్ చేస్తు వారు నిరాకరి స్థే , వారే పత్రికలకు ఎలక్ట్రాన్ మీడియాకు సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు రాయిస్తారు. వీరే పోలీస్ ఇంటిలిజెన్స్ ఎస్ బి వారికి చెప్పి మాట్లాడించి బ్లాక్ మెయిల్ చేయిస్తారు.. కొంతమంది నిరుద్యోగ యువత ఉపాధి కోసం పని నేర్చుకొని, మరి కొంత మందికి ఉపాధి పొందుతూ జీవితం సాగిస్తున్న వారిని కూడ ఇబ్బందులకు గురిచేస్తున్నారు . ఖమ్మం సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగి పై ఊరు పేరు లేని విలేకరులు , జిల్లాలో ఏ సబ్ రిజిస్టర్ కార్యాలయం పై జరిగిన రీతిలో ఇక్కడ సబ్ రిజిస్టర్ పై లేనిపోని ఆరోపణ చేస్తూ ఒత్తిడికి గురి చేయడం పరిపాటిగా మారింది.

## మేడం అన్ని పత్రాలు అడగడం తప్పా

గ్రామీణ ప్రాంతంలో ఉన్న గ్రామ కంఠం భూముల్లో ఇండ్లు , వెంచర్లు ఇతర రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో అన్ని పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తామని అనడమే వీరికి తప్పు అవుతుంది మేము ఏ పర్మిషన్ తేలేము కానీ మాకు రిజిస్ట్రేషన్ చేయాలి లేదంటే మీడియాతో చెప్తాం అది ఇది అని కొంతమంది పని కట్టుకొని చేస్తున్న పని ఇకనైనా ఇలాంటి చర్యలను మానుకొని ఉంటే డాక్యుమెంట్ రైటర్లతో పాటు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు కూడా ఇబ్బందులకు గురి కాక తప్పదు! అంతేకాకుండా ప్రభుత్వ ఆదాయానికి వచ్చే నిధికి గండి కొట్టే దిశగా ఈ చర్యలు కొనసాగుతున్నవి . గతంలో పనిచేసిన కొంతమంది సబ్ రిజిస్టర్లు ఈ రకమైన వేధింపులకు గురై సస్పెండ్ అయిన సంగతి విధితమే .

## ప్రభుత్వానికి భారీ ఆదాయం

మండలాల్లో వివిధ గ్రామాల్లో ఉన్న గ్రామకంఠం భూముల్లో ఉన్న ఇళ్ల స్థలాలకు ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది కొంతమంది ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయించి సూక్ష్మ రుణాలు తీసుకుంటున్నారు ఈ నేపథ్యంలోనే కార్యదర్శి ధ్రువీకరణ పత్రంతో పాటు పర్మిషన్ మ్యాపు, బ్లూ ప్రింట్ లాంటి పత్రాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు కొన్ని మండలాల్లో అయితేనే ఇంటి పన్ను లింకుగా రిజిస్ట్రేషన్ సాఫీగా సాగుతున్నవి ఏది ఏమైనా సాఫీగా జరిగే రిజిస్ట్రేషన్ నిలుపుదల చేస్తే ప్రభుత్వ ఆదాయానికి గండితోపాటు రుణాలు తీసుకునే ప్రజల్ని మనం ఇబ్బందులు గురి చేసిన వారవుతారు. అంతా సమన్వయంతో కలిసి పని చేసుకుంటే రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మంచి పేరుతో పాటు ప్రజల పనులు సాఫీగా సాగుతాయి అనే భావన అందరిలో ఉంటేనే ముందుకు సాగుతోంది. లేదంటే ఎప్పుడూ ఖమ్మం రూరల్ ఒక వివాదాల ముద్ర గానే కొనసాగుతోంది.

# ఉన్నత మానవీయ విలువలను పెంపొందించే శక్తి మార్క్సిజానికే ఉంది

**సిపిఎం రాజకీయ విద్యా విభాగం జిల్లా బాధ్యులు పల్లా కొండలరావు**

**బోనకల్,డిసెంబర్ 01,మహా :** మార్క్సిజం శాశ్వతంగా నిలిచి ఉండే శాస్త్రీయ సిద్ధాంతమని సిపిఎం రాజకీయ విద్యా విభాగం జిల్లా బాధ్యులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో మార్క్సిజం విశిష్టత – అధ్యయనం ప్రాధాన్యత అనే అంశంపై క్లాస్ ను పల్లా కొండలరావు బోధించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రజలు, ప్రకృతి ఉన్నంత కాలం మార్క్సిజం ఉంటుందని తెలిపారు. మార్క్సిజం పిడివాదం కాదని ప్రజలందరి మేలుకోరే, అంతరాలు, ఆధిపత్యాలు లేని మహోన్నత మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించేందుకు ఆచరణను రూపొందించిన శాస్త్రీయ సిద్ధాంతమని చెప్పారు. ప్రజలందరికీ ప్రకృతి వనరులను సమానంగా అందించగలిగే, దోపిడీ లేని, పర్యావరణ పరిరక్షణ కలిగించే మానవ సమాజం కలకాదని, ఆచరణలో సాధ్యమని మార్క్సిజం బోధిస్తుందన్నారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా ఆచరణకు మార్గం చూపే దిక్సూచిలా మార్క్సిజం పనిచేస్తుందన్నారు.



మార్క్సిజం ను ఇష్టపూర్తిగా అధ్యయనం చెయ్యడం , ప్రజల భాషలో బోధించగలిగే శక్తిని ఇవ్వడం స్టడీ సర్కిల్ ద్వారా సాధ్యమవుతుందన్నారు. మనిషిలో మేధావిని, సృజనాత్మకతను వెలికితీసి వాటిని ఉన్నత మానవీయ విలువలను పెంపొందించేలా పరిపూర్ణమైన మనిషిని ఆవిష్కరించే శక్తి మార్క్సిజానికే ఉంటుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్,మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బంధం శ్రీనివాసరావు, మాజీ ఎంపిపిలు తుళ్ళూరు రమేష్, చిట్టమోదు నాగేశ్వరరావు, గుగులోతు నరేష్, మహిళా సంఘం నేత జొన్నలగడ్డ సునీత తదితరులు పాల్గొన్నారు.

# సింహ గర్జన మహాసభకు తరలివచ్చిన మాలలు

**ఖమ్మం సిటి, డిసెంబరు 01, మహా:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలో జరిగిన సింహ గర్జన మహాసభకు ఖమ్మం పట్టణం, పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మాలలు తరలివెళ్లారు.అంబేద్కర్ సెంటర్లో జండా ఊపి, మాల మహానాడు రాష్ట్ర నేతలు దామల్ల సత్యనారాయణ మరియు మోటపోతుల బాబురావులు సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాల కుటుంబ సభ్యులు, బంధువులు, మరియు గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జిల్లా నేతలు వరద నరసింహారావు, కాలంగి దేవదానం, వెంకన్న, కిరణ్ ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దూందాంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవం

- ఏడాది కాలం ప్రజా ప్రభుత్వ విజయాలపై కళా ప్రదర్శనలు.
- ఆరు గ్యారంటీలతో అభివృద్ధికి బాటలు.
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన
- ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో ఆకట్టుకున్న అంతడుపుల నాగరాజు బృందం నాటక, గేయ, నృత్య కళా ప్రదర్శనలు.



**ఖమ్మం, డిసెంబర్ -01:మహా:** ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విజయోత్సవాలు తెలియజేస్తూ నిర్వహించిన నాటక, నృత్య కళాప్రదర్శనలు దుం దాం గా కొనసాగి ఆకట్టుకున్నాయి. ఆదివారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండల కేంద్రం నాయుడుపేట చౌరస్తాలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారంటీ లతో అభివృద్ధికి బాటలు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన వచ్చిందని, సింగరేణి బొగ్గు అగ్గి మాది, ప్రభుత్వం వచ్చిన వెంటనే కొలవుల జాతర వచ్చింది, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలకు మద్దతు ధర, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, వచ్చింది వచ్చింది పల్లెలకు పండుగ సందడి, మా తెలంగాణ కోటి రతనాల వీణ, జై తెలంగాణ అని ఏడాది కాలంలో ప్రజా ప్రభుత్వవిజయాలను తెలియజేస్తూ అంతడుపుల నాగరాజు సారథ్యంలో నాటక, గేయ రూపంలో ప్రదర్శించిన కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అంతకుముందు సాంస్కృతిక సారథి కళాకారులచే తెలంగాణలో రైతే రాజు అయ్యే, రైతుల నేస్తం మన రేవంత్ అన్న అని పాడిన గేయం అందరిని ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి/ మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ఎం.పి.డి. ఓ. కుమార్, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఇఓ శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





## నేడు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, డిసెంబర్ -01, మహా:** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (డిసెంబర్ 2న) మధిరలోని రెడ్డి రెడ్డి గార్డెన్స్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లలో కనీస ఏర్పాట్లు చేయాలి



**వైరా, డిసెంబర్01, మహా:** అకాల వర్షాలు ధాన్యం తడవకుండా వ్యవసాయ మార్కెట్లో, కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం మధ్యాహ్నం వచ్చిన అకాల వర్షాలు కారణంగా వైరా మార్కెట్లో ధాన్యం రైతులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తెలంగాణ రైతు సంఘం బృందం ఈ సమస్యను పరిశీలించింది.ఈ సందర్భంగా, రాంబాబు మాట్లాడుతూ, వైరా వ్యవసాయ మార్కెట్లో వర్షం నీరు బయటకు వెళ్ళటానికి అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మార్కెట్ ఆవరణలో నీరు చేరి, రేకుల షేడ్స్ పై నుండి ధాన్యం తడిసిపోతుందని చెప్పారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు తోట నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, రైతులు పాల్గొన్నారు.

## సింహ గర్జన మహాసభకు భారీగా తరలివచ్చిన మాలలు

**ఖమ్మం సిటి, డిసెంబరు 01, మహా:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలో జరిగిన సింహ గర్జన మహాసభకు ఖమ్మం పట్టణం, పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మాలలు తరలివెళ్లారు. అంబేద్కర్ సెంటర్లో జండా ఊపి, మాల మహానాడు రాష్ట్ర నేతలు దామల్ల సత్యనారాయణ మరియు మోటపోతుల బాబురావులు సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాల కుటుంబ సభ్యులు, బంధువులు, మరియు గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జిల్లా నేతలు వరద నరసింహారావు, కాలంగి దేవదానం, వెంకన్న, కిరణ్ ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

